## 32. Chapter 12 - Slokam 8

mayye:va mana a:dhathsva
mayi buddhim nive:saya |
nivasishyasi mayye:va
atha u:rdhvam na samsayaha ||

మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ |
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ||

తా: హే అర్జున! నీ మనస్సును పూర్తిగా నాయందు చేర్చుము. శ్రమలేక సులభముగ లభించువాడగుటచే నీ ధ్యానమునకు నన్నాలంబనముగ చేసికొమ్ము. గొప్ప పురుషార్ధము నేనేయనెడి ధృఢమైన అధ్యవసాయమువల్ల నీ భారమంతయు నాపై నిలిపి నీవుండగలుగుదువు. తల్లి ఒడిలోని శిశువువలె, ఆచార్యుని నీడలోని శిష్యునివలె నీవు నిర్భరుడవు. నిర్భయుడవై నా రక్షణలో అమరి యుండగలవు. నీవిందు సంశయించవలసిన పనిలేదు. ప్రమాణము చేయుచున్నాను సుమా!

Focus your mind on Me and engage all your intellect on Me, then you will dwell in Me always, without doubt. I promise.

**The Dew of Essence** విశేషార్థము

**To turn your mind / heart into a temple of Lord is salvation / liberation.**

మనుస్సుని మాధవుని మందిరముగా మలచడమే మోక్షము.